దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

మంగళవారం 09 09 2025

సంపుటి 1 సంచిక 131

పేజీలు : 02

UDYAM / TS-09-0148996



1914: తెలంగాణ ప్రజల ఉద్యమ ప్రతిధ్వని, ప్రజాకవి కాళోజీ నారాయణరావు జననం (మ.2002).

చరిత్రలో ఈ రోజు

1828: సోవియట్ యూనియన్ కు చెందిన రచయిత లియో టాల్‌స్టాయ్ జననం
1908: ఆంధ్రపత్రిక ప్రారంభించబడినది.
1941: కంప్యూటర్ శాస్త్రవేత్త డెన్నిస్ రిచీ జననం.
1953: భారతీయ సినీ నటీమణి మంజుల జననం (మ. 2013).
1963: తెలుగు రంగస్థల నటీమణి గుంటూరు లక్ష్మి జననం.
1967: భారతీయ చలనచిత్ర నటుడు అక్షయ్ కుమార్ జననం.
1987: బీహార్ కు చెందిన భౌతిక శాస్త్రవేత్త తథాగత్ అవతార్ తులసి జననం.
2010: నిర్మాత దగ్గుబాటి రామానాయుడుకు భారత ప్రభుత్వం దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం ప్రకటించింది.
2014: తెలంగాణ భాషా దినోత్సవం

మూసీ ప్రక్షాళన చేసి ప్రజలకు విముక్తి కల్పిస్తాం

పదేళ్లలో హైదరాబాద్‌ను అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దుతాం.. లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

7,360 కోట్ల వ్యయంతో మూసీ నది పునరుజ్జీవం పథకానికి గండిపేట వద్ద సీఎం శంకుస్థాపన

దశ , హైద్రాబాద్

రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌ను అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మహానగరాన్ని అభివృద్ధి చేయడంలో ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు నిర్వాసితులు అందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. గోదావరి తాగునీటి సరఫరా పథకం (ఫేజ్ II & III), ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలను నింపడం ద్వారా మూసీ నది పునరుజ్జీవం పథకానికి గండిపేట వద్ద సీఎం శంకుస్థాపన చేశారు. దాదాపు 7,360 కోట్ల వ్యయంతో రెండేళ్లలో పూర్తి చేయాలన్న లక్ష్యంతో చేపట్టే ఈ ప్రాజెక్టు కోసం గోదావరి నది నుంచి 20 టీఎంసీ నీటిని తరలించడం ప్రధానం కాగా, అందులో జంట నగరాల తాగునీటి అవసరాల కోసం 17.50 టీఎంసీల నీటిని ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులను నింపడం, మరో 2.50 టీఎంసీల జలాలను మూసీ నది పునరుజ్జీవనానికి కేటాయించడానికి ఉద్దేశించిన ప్రాజెక్టు ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "గోదావరి జలాలను తరలించే ఈ గొప్ప కార్యక్రమం ద్వారా జంట నగరాల తాగునీటి సమస్యను పరిష్కరించడమే కాకుండా మూసీ కాలుష్యాన్ని నివారించి నల్గొండ జిల్లా ప్రజలకు విముక్తి కల్పిస్తాం. మురికికూపంగా మారి విషం చిమ్ముతున్న మూసీ జలాల

వల్ల ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, భువనగిరి, ఆలేరు ప్రాంతాల్లో నీరు తాగితే పశువులే కాదు, మనుషులు ప్రాణాలు పోతున్నాయి. పుట్టబోయే బిడ్డలు సైతం అంగవైకల్యంతో పుడుతున్నారు. గుజరాత్ రాష్ట్రంలో సబర్మతీ, ఉత్తర ప్రదేశ్‌లో గంగా, ఢిల్లీలో యమునా నదుల ప్రక్షాళన చేసుకున్నప్పుడు 4 కోట్ల తెలంగాణ ప్రజలకు సంబంధించిన మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగొద్దన్నారు. ఆ జిల్లా ప్రజలతో కలిసి నడిచినప్పుడు ఎలాగైనా సరే మూసీని పునరుజ్జీవింపజేయాలని ప్రజలు కోరినప్పుడు ఆరోజు మాటిచ్చా. మూసీని ప్రక్షాళన చేస్తాం. హైదరాబాద్ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుతాం. హైదరాబాద్ ఫ్యాక్టరీల కాలుష్యం మూసీలో కలవకుండా నియంత్రిస్తాం. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ , గడ్డం వివేక్ వెంకటస్వామి , స్థానిక శాసనసభ్యుడు ప్రకాశ్ గౌడ్ తో పాటు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాంత ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మేడారం అభివృద్ధి పనులపై సమీక్ష

మేడారం అభివృద్ధికి సంబంధించిన పనులు వంద రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మేడారం, బాసర ఆలయాల

..మిగతా 2వ పేజీలో ➔

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షునిగా పాపిరెడ్డి ఏకగ్రీవం

దశ, నకిరేకల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నకిరేకల్ శాఖ నూతన అధ్యక్షునిగా ఏవిఎం విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సంఘం జిల్లా ప్రతినిధులు ఆంజనేయులు రామలింగం ఆధ్వర్యంలో సోమవారం సంఘ కార్యాలయంలో ఎన్నికల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం నూతన భవనం తన పదవీకాలంలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు సంఘ సభ్యుల సంక్షేమం కోసం పాటుపడతానన్నారు. నూతన కార్యదర్శిగా వీర మల్ల రవీందర్ కోశాధికారిగా చిక్కు రవీందర్ అసోసియేట్ అధ్యక్షునిగా పోతుల రామచంద్రయ్య ఉపాధ్యక్షులుగా పోతుల వెంకటనారాయణ పూజార్ల ఉత్తర జాయింట్ సెక్రటరీగా భిక్షం రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి అంజయ్య పబ్లిసిటీ సెక్రటరీగా ఆంజ నేయులు గౌరవ అధ్యక్షులుగా వంటల రామలింగం ముఖ్య సలహాదారుగా కందుల సోమయ్యలు ఎన్నికైనట్లు ప్రకటించారు.

చికితను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్...

కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన తొలి మహిళగా రికార్డు సృష్టించిన చికిత తానిపర్తి వచ్చే ఒలింపిక్స్‌లో పోటీ పడేలా ప్రభుత్వ తరఫున పూర్తిస్థాయిలో శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు.

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత ముఖ్యమంత్రి ని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ టి. భానుప్రసాద్ , ఎమ్మెల్యే విజయ రమణా రావు , తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివ సేనారెడ్డి ఇతర ప్రతినిధులు ఉన్నారు.

దశ, హైద్రాబాద్

21వ తేదీ నుంచి దసరా సెలవులు..

రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు దసరా సెలవులను ప్రకటించింది. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకూ పాఠశాలలకు సెలవులు ఇచ్చింది. జూనియర్ కాలేజీలకు 28 నుంచి అక్టోబర్ 5 వరకూ సెలవులు ప్రకటించింది. కాగా, తెలంగాణలో దసరా పండుగ అత్యంత ఘనంగా జరుగుతుంది. దేవీ నవరాత్రుల కోసం హైదరాబాద్ నగరంలోని పలు వీధుల్లో అమ్మవారి విగ్రహాలను సైతం ఏర్పాటు చేస్తారు. బతుకమ్మ ఆట,పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఇక, ఈ ఏడాది దసరా పండుగ అక్టోబర్ 2వ తేదీన వచ్చింది. ప్రాంతాలను బట్టి పండుగ జరుపుకునే తేదీలో తేడా ఉంటుంది.

దశ, హైద్రాబాద్

రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయాలి

రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

దశ, అబ్దుల్లాపూర్‌మెట్: రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండరెడ్డి అన్నారు. సోమవారం కమిషన్ సభ్యులతో కలిసి బాటసింగారం పండ్ల మార్కెట్‌ను సందర్శించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం కోసమే పని చేస్తుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు మార్కెట్ కమిటీలు చొరవ తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్నిమార్కెట్ కమిటీల పనితీరును సమీక్షిస్తున్నామని...గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారుల పనితీరు చాలా బాగుందని కితాబునిచ్చారు. కొహెడలో ఏర్పాటు చేయబోయే మార్కెట్ నిర్మాణాలను అతి త్వరలో ప్రారంభమవుతాయన్నారు. అనంతరం బత్తాయి మార్కెట్‌ను సందర్శించారు. తెలంగాణలో బత్తాయి దిగుబడి క్రమంగా తగ్గుతుందన్నారు. బాటసింగారం పండ్ల మార్కెట్‌లో బత్తాయి రైతులకు చెల్లించే గిట్టుబాటు ధర సంతృప్తిగా ఉందన్నారు. ఉద్యానవన పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు సునీల్ రెడ్డి (భూమి సునీల్), గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్ భాస్కరచారి, డైరెక్టర్లు అంజయ్య, బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, నర్సింహ, గణేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం, మార్కెట్ డీడీ ప్రసాద్ రావు, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, పలువురు అధికారులున్నారు.

స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

దశ, హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. దీంతో పంచాయతీ, పరిషత్ ఎన్నికలు మరింత ఆలస్యంగా జరిగే అవకాశం ఉంది. ఈ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రపతి, గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉంది. ఈనెల 30లోపు బిల్లులు ఎటూ తేలకపోతే.. హైకోర్టును ఆశ్రయించి ఎన్నికలకు మరింత గడువు కోరే యోచనలో ప్రభుత్వం ఉంది. బిహార్ ఎన్నికలు అయిపోయిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోందట. ఇందుకోసం హైకోర్టును రెండు నుంచి మూడు నెలల గడువు అడిగాలని చూస్తోందట. కాగా, ఆగస్టు 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కేబినెట్ భేటీ అయింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు సిఫార్సు చేసింది.

దోమలతోనే డెంగ్యూ

ఆర్కేపురంలోని టెలిఫోన్ కాలనీలో బాలుడికి డెంగ్యూ

బాధితుడి ఇంటి పరిసరాలను పరిశీలించిన అధికారులు

దశ, ఎల్బీనగర్: ఇంటి ఎదుట, వీధుల్లో నీకీ నిల్వలతోనే డెంగ్యూ వైరస్ వ్యాప్తి చెందుతుందని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్ కాలనీలో ఒక బాలుడికి డెంగ్యూ సోకిన విషయం సోమవారం వెలుగులోకి వచ్చింది. బాలుడిని ఒక ప్రైవేటు దవాఖానలో చికిత్స చేయిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న సరూర్ నగర్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ బాధితుడి ఇంటిని, ఇంటి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దోమల నివారణతోనే డెంగ్యూ వైరస్ వ్యాప్తిని అరికట్ట వచ్చాన్నారు. దోమలతో వచ్చే వ్యాధులు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు వారానికి ఒకసారి డ్రై డే పాటించాలని, నీటి నిల్వలను తొలిగించి దోమల వృద్ధిని అరికట్టి, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నుంచి సంరక్షించుకోవాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించి, దోమ గుడ్లు పెట్టే ప్రదేశాలను గుర్తించి, నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలిగించాలని కోరారు. దోమలతో డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. అనంతరం టెలిఫోన్ కాలనీలో ఉన్న నీటి నిల్వల్లో యాంటీ లార్వాలు వదిలారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ రాంబాబు, సూపర్ వైజర్ శ్యాంసుందర్, డీఎంహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

దసరా ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ...

హయత్ నగర్ పాత గ్రామం లో ఉన్నటువంటి శ్రీ చక్ర సహిత మహామయి రాజరాజేశ్వరి దేవి ఆలయం వద్ద ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను సోమవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఉత్సవాలు ఈ నెల 22 న ప్రారంభమై అక్టోబర్ 2 వరకు జరగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆగమయ్య యాదవ్, గంగాని శ్రీనివాస్, విశ్వేశ్వరయ్య, జనార్ధన్, శ్రీకాంత్, సూర్యా నాయక్ ,రాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

దశ, హయత్ నగర్

10న జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితా

ఇంచార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ కె. శ్రీనివాస్

దశ, రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా పరిధిలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన తుది ఓటరు జాబితా సెప్టెంబర్ 10న విడుదల కానుందని ఇంచార్జ్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్ వెల్లడించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేశామని తెలిపారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించామన్నారు. అందిన సూచనలు, అభ్యంతరాలను పరిశీలించి అవసరమైన మార్పులు చేసిన అనంతరం తుది జాబితా ప్రకటిస్తామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా తుది జాబితా రూపకల్పనలో సహకరించాలని ఆయన కోరారు. మండల స్థాయిలో నిర్వహించిన సమావేశాల్లోనూ ఇదే సూచనలు అందజేశామని వివరించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిప్యూటీ సీఈఓ రంగారావు, కాంగ్రెస్ ప్రతినిధులు ఎన్. మహేష్, ఆవుల యాదయ్య, కె. రాజ్‌కుమార్, బీఆర్ఎస్ నుండి వనం శ్రీనివాస్, బీజేపీ నుండి కె. అనంతయ్య గౌడ్, అంబాజీ శ్రీనివాస్, సీపీఎం నుండి పగడాల యాదయ్య, సీపీఐ నుండి పాలమాకుల జంగయ్య, పానుగంటి పర్వతాలు, టిడిపి నుండి జె. రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..

వికలాంగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి: గిద్దె రాజేష్

దశ సూర్యాపేట ప్రతినిధి : ఓటుకు నోటు ఇవ్వడం తెలిసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అసెంబ్లీ ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్న విషయం తెలియకపోవడం దురదృష్టకరమని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ అన్నారు. సోమవారం ఆత్మకూరు(ఎస్) మండలం కందగట్ల గ్రామ నూతన జెండా గద్దె ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేలా ప్రత్యేక చట్టం చేసి వికలాంగులకు రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థలు ఎన్నికలు వెళ్లాలని లేకుంటే అసెంబ్లీ ఎన్నికల హామీలను నెరవేర్చని అబద్ధాల హస్తం పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీని రాష్ట్రవ్యాప్తంగా అంతం చేయటమే లక్ష్యంగా తమ ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య, బాబు, గుంటి శివకుమార్, గోగుల పద్మా రెడ్డి, భువనగిరి భద్రయ్య, ఆరూరి బాబు, కొండ సైదులు యాదవ్, మున్న మధు యాదవ్, ఉప్పునూతల నరసయ్య, ఏసు సురేష్, బుల్లి తదితరులు పాల్గొన్నారు.

02
మంగళవారం
9-9-2025
WWW.DASHANEWS.COM

అతడు "....

ఒక చిచ్చు రేపిన పిడుగై
ఒక అలజడి రేగిన సంద్రమై
ఒక తిరుగుబాటు ఎగరేసిన
బావుటాయై
ఒక ఆందోళన నిర్వహించిన
కలకలమై
నిరసన గళమెత్తిన వీరుడతడు

అవనిలో అవకతవకలకు
చెమ్మగిల్లిన నయనమతడు
పదవుల మీద, పైసల మీద
మోజు లేని విరాగి అతడు

దౌర్జన్యాలను అన్యాయాలను
వ్యతిరేకించిన ప్రజాస్వామిక
ఆక్రోశమతడు
అవినీతి చీకట్లను పారదోలేందుకు
ధిక్కారం ప్రజ్వలించిన సూర్యుడతడు

నిరంకుశుల గుండెల్లో
మార్మోగిన సింహనాదమతడు
వైవిధ్యాలు ,వైరుధ్యాలు లేని
ప్రత్యేక తెలంగాణ లక్ష్యమతడు

జీవనదికున్నంత గుండెతడి
అమ్మనుడికున్నంత పలుకుబడి
కంఠీరవాన్ని మించిన కంఠధ్వని
కలబోసిన తెలుగుతేజమతడు

(నేడు సెప్టెంబర్ 9 ప్రజా కవి కాళోజీ నారాయణరావు గారి జయంతి సందర్భంగా....)

రచన:
@ డాక్టర్ చింతల రాకేశ్ భవాని
తెలుగు సహాయ ఆచార్యులు
కవి,రచయిత,గాయకులు
సినీ సాహిత్య పరిశోధకులు
సెల్ :9246607551

గణనాథుడే కాదు... ధననాథుడు కూడా..

గణేష్ చతుర్థి సందర్భంగా దేశవ్యాప్తంగా రూ. 45,000 కోట్ల వ్యాపారం!

దశ, తెలంగాణ బ్యూరో: గణేష్ చతుర్థి అంటే కేవలం భక్తి, సంతోషాల పండుగ మాత్రమే కాదు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే ఓ అద్భుతమైన ఉత్సవమని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ తెలిపింది. ఈ పండుగ ద్వారా ఈ ఏడాది వేల కోట్ల వ్యాపారం జరిగినట్లు చెప్పింది. వివరాల్లోకి వెళితే .. దేశంలో గణేష్ చతుర్థి అంటే రంగు రంగుల పందిళ్లు, డీజే మోతలు, భక్తితో కూడిన ఉత్సాహం గుర్తుకొస్తాయి. కానీ ఈ పండగ కేవలం భక్తి, సంస్కృతి మాత్రమే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఊపు తెచ్చిందని చెప్పవచ్చు. ఎందుకంటే ఈ ఏడాది గణేష్ చతుర్థి సందర్భంగా దేశవ్యాప్తంగా దాదాపు రూ. 45,000 కోట్ల వ్యాపారాన్ని తెచ్చిందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ అంచనా వేసింది. గత ఏడాది రూ.25,000 కోట్ల వ్యాపారం జరిగినట్లు తెలిపింది. ఈసారి పూర్తిగా స్వదేశీ ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల అనేక వ్యాపార రంగాలకు మేలు జరిగిందని చెప్పింది.

విగ్రహాలే రూ. 1000 కోట్ల వ్యాపారం

గణేష్ చతుర్థి సమయంలో ఒక్క గణపతి విగ్రహాల వ్యాపారమే రూ. 1000 కోట్లకు పైగా జరిగింది. అంతేకాదు పుష్పాలు, దండలు, కొబ్బరికాయలు వంటి అవసరమైన సామగ్రి కొనుగోళ్లు మరో రూ. 500 కోట్ల బిజినెస్ అయ్యింది. ఇక మోదకాలు, ఇతర స్వీట్ల డిమాండ్ ద్వారా రూ. 2,000 కోట్లను దాటేసింది. పండగ సమయంలో కేటరింగ్, స్నాక్స్ సర్వీసులు రూ. 3,000 కోట్ల వ్యాపారాన్ని సృష్టించాయి.

పందిళ్లతో రూ. 10,000 కోట్ల ఖర్చు

ఈ ఏడాది దేశవ్యాప్తంగా సుమారు 20 లక్షల గణేష్ పందిళ్లు ఏర్పాటయ్యాయి. ఒక్క మహారాష్ట్రలోనే 7 లక్షల పందిళ్లు, కర్ణాటకలో 5 లక్షలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్‌లలో ఒక్కో చోట 2 లక్షల చొప్పున పందిళ్లు వెలిశాయి. ఒక్కో పందిరికి కనీసం రూ. 50,000 ఖర్చు చేసినా, అలంకరణలు, ఏర్పాట్లు, పూజల కోసం మొత్తం రూ. 10,000 కోట్లకు పైగా ఖర్చయిందని భారతియా వెల్లడించారు.

టూరిజం, రిటైల్‌కు ఊపు

గణేష్ చతుర్థి కేవలం పూజలు, పందిళ్లతోనే ఆగలేదు. ఈ పండగ స్థానిక టూరిజం, బస్సులు, క్యాబ్‌లు, రైళ్ల వ్యాపారాలకు రూ. 2,000 కోట్ల ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. బట్టలు, ఆభరణాలు, హోమ్ డెకర్, గిఫ్ట్ ఐటెమ్‌ల రిటైల్ వ్యాపారం రూ. 3,000 కోట్లకు చేరింది. పెద్ద ఎత్తున ఈవెంట్‌లు నిర్వహించే ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు 5,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించాయి.

ఎకానమీకి గణపతి బూస్ట్

గణేష్ చతుర్థి మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, తమిళనాడు, గోవా వంటి రాష్ట్రాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చిందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ సెక్రెటరీ జనరల్ ఎమెరిటస్ ప్రవీణ్ ఖండేల్‌వాల్ తెలిపారు. రక్షా బంధన్‌తో మొదలైన పండగల సీజన్ గణేష్ చతుర్థి, నవరాత్రులు, దసరా, కర్వా చౌత్, దీపావళి, ఛత్ పూజ ఆ తర్వాత పెళ్లిళ్ల సీజన్‌తో భారత ఆర్థిక వ్యవస్థ ఊపందుకోనుందని అంచనా వేసింది.

బతుకమ్మ చీరెలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తుంగతుర్తిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహిళల నిరసన ధర్నా

దశ సూర్యాపేట ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావొస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందని తుంగతుర్తి మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం. తుంగతుర్తి తెలంగాణ మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా చీరెలు పంపిణీ చేయాలంటూ వందలాది మంది మహిళలతో తుంగతుర్తి మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బి అర్ ఎస్ మహిళా అధ్యక్షురాలు తునికి లక్ష్మి, తాటికొండ సోమలక్ష్మి, పులుసు ఇందిరమ్మ, పోలెపాక ఉపేంద్ర, గుగులోతు కాంతమ్మ, బొంకూరి విమల, రేగటి మంజుల, ఆకారపు మంజులతో పాటు జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు తునికి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

దశ సూర్యాపేట ప్రతినిధి : సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, గురువుని మించిన దైవం మరొకటి లేదని సూర్యాపేట స్నేహనగర్ కాలనీవాసులు కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లాకేంద్రంలోని స్నేహ నగర్ లో సామూహిక ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కాలనీ వాసులు యాకయ్య, గుణగంటి నర్సింహారావు, వీరన్న, రవి కుమార్, శ్రీలత, రాధికా, లింగయ్య, ప్రవీణ్, ఝాన్సీ విద్యార్థులు, సన్మానిత ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

❖ *రూ.5వేలు అందజేసిన సురక్ష సేవా సంఘం*



దశ, అబ్దుల్లాపూర్మెట్ : అబ్దుల్లాపూర్మెట్ జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీకి చెందిన నిరుపేద డిగ్రీ చదివే యువతి శివాని (23) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. శివాని కుటుంబ సభ్యులకు సురక్ష సేవా సంఘం ద్వారా రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపిశంకర్ యాదవ్ మాట్లాడుతూ.. శివాని బంధువులు ఉన్నప్పటికీ... వారందరూ.. దూర ప్రాంతాలలో ఉండటం వలన సహాయం కోసం సురక్షసేవా సంఘ ప్రతినిధులను ఆశ్రయించిన్నట్లు తెలిపారు. వెంటనే స్పందించి సురక్ష గ్రూపు సభ్యుల నుంచి విరాళాలు సేకరించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5000లు యువతి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం సభ్యులు, జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి

❖ *సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి*

దశ, సూర్యాపేట ప్రతినిధి : అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీ చేయాలని కోరు సోమవారం సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయం ముందు, తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో రూరల్ మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన వారికి ఇవ్వకుండా ఉండడం వల్ల నిరుపయోగంగా ఉండటంవల్ల శిథిల వ్యవస్థకు మారుతున్నాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు తవ్వి తీసిన రోడ్లు నిర్మించని కారణంగా రోడ్లు మొత్తం గుంతల మాయమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ కొప్పుల రజిత ఎలుగూరి గోవిందు మద్దెల జ్యోతి సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి సిపిఎం 3 టౌన్ కార్యదర్శి చిట్లింకి యాదగిరి రూరల్ మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి మండల కమిటీ సభ్యులు మేకనబోయిన సైదమ్మ, మందడి రామ్ రెడ్డి, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, పందిరి సత్యనారాయణరెడ్డి, బోళ్ల నాగేందర్ రెడ్డి, కామల్ల లింగయ్య, నారాయణ, వీరారెడ్డి, నల్లమేకల అంజయ్య, జనగాం సత్తయ్య, చెరుకు సత్యం, తీగల లింగయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నిరుద్యోగులను మోసం చేసింది

❖ *విద్యార్థుల రాజకీయ పార్టీ వ్యవస్థాపకుడు సునీల్*

దశ, ఎల్బీనగర్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను మోసం చేసిందని విద్యార్థి రాజకీయ పార్టీ వ్యవస్థాపకుడు సునీల్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాబోయే ఉప ఎన్నికల్లో నిరుద్యోగులు తమ హక్కులను కాపాడుకోవడానికి, తమ సమస్యలకు పరిష్కారం కోసం విద్యార్థుల రాజకీయ పార్టీ వేదికగా ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. సోమవారం అల్కాపురిలోని పార్టీ కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు యెచ్చు సునీల్ మాట్లాడారు. పెద్ద బ్రోకర్ రేవంత్ రెడ్డి చిన్న బ్రోకర్ అయిన తీన్మార్ మల్లన్నతో స్వార్థపూరిత ప్రయోజనాల కోసం బీసీలకు కొత్త పార్టీ సృష్టించి ప్రజల ఆశలను మోసం చేస్తున్నారని ఖండించారు. విద్యార్థుల రాజకీయ పార్టీ (VRP) ప్రారంభం నుంచే ఉచిత విద్య, ఉచిత వైద్య సేవలను కార్పొరేట్ స్థాయిలో అందించాలనే ధ్యేయంతో ప్రజా పోరాటం చేస్తూ వచ్చిందన్నారు.

ఈ ఉద్యమాన్ని అడ్డుకోవడానికి, దారిమళ్లించడానికి ప్రయత్నిస్తున్న వారిని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నిరుద్యోగులు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజలతో నిజాయితీగా నిలబడలేని, చేతగాని ముఖ్యమంత్రి పాలనలో రైతులు యూరియా బస్తాలు

దొరకని పరిస్థితి ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతుల కష్టాలు, యువత నిరుద్యోగ సమస్యలు, విద్యా వైద్య హక్కులు తదితర ప్రధాన అంశాలుగా ఉప ఎన్నికల్లో మేము ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నిరుద్యోగుల ఐక్య పోరాటం కొత్త దిశగా సాగుతుందన్నారు. సమావేశంలో విద్యార్థి రాజకీయ పార్టీ సెక్రటరీ ఇజ్జగిరి కమలాకర్, జీహెచ్ఎంసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ గోకికార్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అనిల్ కుమార్, ఎల్బీనగర్ ఇంచార్జ్ కోషిగా అనికేత్ తదితరులు పాల్గొన్నారు.

శారీ బాక్స్ ఫోల్డింగ్ పై ఉచిత శిక్షణ

దశ, సూర్యాపేట ప్రతినిధి: శారీ తక్కువ సమయంలో ఎలా కట్టుకోవాలో మెలకువలు నేర్చుకోవాలని త్రిశక్తి వనిత గ్రూప్ నిర్వాకురాలు పసుపర్తి జ్యోతి కృష్ణమూర్తి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం భగవద్గీత మందిరంలో నవీన బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు కక్కిరేణి విజయలక్ష్మి సహకారంతో త్రిశక్తి వనిత గ్రూపు సూర్యాపేట వారి ఆధ్వర్యంలో మహిళలకు శారీ బాక్స్ ఫోల్డింగ్ పై ఉచిత శిక్షణను ప్రారంభించి మాట్లాడారు. పిల్లలకు పెద్దలకు శారీ తక్కువ సమయంలో అనుకోకుండా ప్రయాణం చేయాలన్న, కొత్తవారికి శారి ఎలా కట్టుకోవాలో, ఎలా ఇస్త్రీ చేయాలో ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ సందర్భంగా 50 మంది మహిళలు పాల్గొని శిక్షణ పొందారు.

షాద్‌నగర్‌లో బైక్ దొంగల అరెస్ట్

షాద్‌నగర్: ఇళ్ల ముందు పార్క్ చేసిన బైక్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను షాద్నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూలై 11వ తేదీ ఉదయం ఇందిరానగర్ కాలనీకి చెందిన వెంకటేశ్వర్లు తన గ్లామర్ బైక్ (AP36AZ4694) ను ఇంటి ముందు పార్క్ చేసి, కొద్ది గంటల తర్వాత చూసేసరికి కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు టెక్నికల్ ఆధారాలతో దర్యాప్తు కొనసాగించారు. సెప్టెంబర్ 11న పోలీసులు మోడ్కుపల్లి శివ (23), బ్యాగరి రామచందర్ (28) లను అరెస్టు చేశారు. విచారణలో నిందితులు షాద్నగర్ పరిధిలో ఇండ్ల ముందు తాళాలు వేసిన బైక్లను గమనించి, ఎవరూ లేని సమయంలో హ్యాండిల్ విరగ్గొట్టి దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారు. గ్లామర్ బైక్, పల్సర్ బైక్ ,పల్సర్ బైక్ ,హీరో స్ప్లెండర్ ప్లస్ నాలుగు బైకులు, రూ. 2 లక్షలు నగదు రికవరీ చేసినట్టు పేర్కొన్నారు. నిందితులను రిమాండ్ కు తరలించినట్టు పేర్కొన్నారు. ఈ కేసు ఛేదనలో శంషాబాద్ డిసిపి రాజేశ్, అడిషనల్ డిసిపి కె.పూర్ణచందర్, షాద్నగర్ ఏసిపి ఎస్.లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో, ఇన్స్పెక్టర్ పి.విజయ్ కుమార్, డిఐ వెంకటేశ్వర్లు, డి.ఎస్.ఐ జి.శివరెడ్డితో పాటు క్రైమ్ టీమ్ సభ్యులు రవీందర్, సంతోష్, కర్ణాకర్, జాకీర్, రాజు కీలక పాత్ర పోషించారు. కేసు చేదించిన పోలీసులకు రివార్డులను ప్రశంస పత్రాలను అందించారు.

విముక్తి కల్పిస్తాం

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించి సీఎం సూచనలు చేశారు. అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్‌ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ గారు, ధనసరి అనసూయ సీతక్క ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు , దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ట్రంపెట్ ఇంటర్‌చేంజ్ ప్రారంభం

హైదరాబాద్ మెట్రోపాలిటన్ అభివృద్ధి సంస్థ కోకాపేట వద్ద నిర్మించిన ట్రంపెట్ ఇంటర్‌చేంజ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కోకాపేట నియోపోలీస్ ఓఆర్ఆర్ (ఎగ్జిట్ 1A) వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , వివేక్ వెంకటస్వామి , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్ – 2025 కు తెలంగాణ ఆతిథ్యం

దశ, హైదరాబాద్ : 7వ అఖిల భారత జైలు డ్యూటీ మీట్ - 2025 సెప్టెంబర్ 9 నుండి 11 వరకు హైదరాబాద్ లోని ఆర్బీఐఆర్ఆర్ తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీలో జరగనుంది. ఈ సందర్భంగా నేడు తెలంగాణ జైలు మరియు సవరణాశాఖ తరపున పాల్గొనే అన్ని రాష్ట్రాల బృందాలకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని బిపిఆర్ అండ్ డి పర్యవేక్షణలో జరుగుతోంది.

డా. సౌమ్య మిశ్రా, ఐపీఎస్, డీజీ జైళ్లు & సవరణాశాఖ, తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన 21 రాష్ట్రాలు మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాల జట్లకు ప్రత్యేక స్వాగత కిట్లను అందజేశారు. జైలు ఖైదీలచే తయారు చేసిన ఈ కిట్లలో తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా చార్మినార్ కలప మోడల్ కూడా ఉంది. ఈ సందర్భంగా ఆమె బిపిఆర్ అండ్ డి జెండా, అలాగే గత ఆతిథ్య రాష్ట్రం గుజరాత్ జట్టు నుండి జెండాను స్వీకరించి తెలంగాణ ఆతిథ్యాన్ని అధికారికంగా ప్రారంభించారు. తెలంగాణ జైలు శాఖ ఉన్నతాధికారులు, బిపిఆర్ అండ్ డి ప్రతినిధులు హాజరయ్యారు.